గోలకొండ పత్రిక

103574

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 హైదరాబాదు—దక్కన్. REGISTERED No. M. 2185

సంపుటము ౨ { విభవ సంవత్సర వైశాఖ శు॥ ౯ శనివారము (౨౮ ఏప్రిల్ ౧౯౨౮) { సంచిక ౯౬

దక్షిణాఫ్రికా భారతీయులు

ఆచార్య. యస్. క్లేర్ కెగారు

స్వతంత్రత ననుభవించుచున్న దక్షిణాఫ్రికా ప్రభుత్వమునకు నల్లజాతులను పాలించు అధికారము నొసంగుట భావ్యము గాదను అభిప్రాయము ఇంగ్లండునం దచటచట యుద్భవించి యున్నది. కావుననే సంయుక్త ప్రభుత్వము భవిష్యత్తునందు ఎర్రస్వర్ణభూ రంగముగా గలదనితలంచు చున్నారు.

ఇట్టి అభిప్రాయములను కలిగియున్నవారు యీమధ్య ఇండియా ప్రభుత్వమువారి మధ్యను ఆఫ్రికా ప్రభుత్వమువారి మధ్యను, ౧౬౦౦౦౦ హైందవ ఆఫ్రికావాసులను గురించి జరిగిన విషయములను గమనించిన వారు.

నేటాలు భారతీయులు

యూనియన్ ప్రభుత్వమునందు ముఖ్యముగా నేటాలునందే భారతీయులు జాస్తిగా యూరోపియన్ జనసంఖ్యకంటె కొంచెము తక్కువగా నున్నారు. వీరు హైందవ ప్రభుత్వము వారి అనుజ్ఞతో నేను నేటాలు యిరోపియనుల కోర్కెలకు భిన్నముగను చక్కెర తోటలయందలి కూలీలుగా మొదట ఇచటకు వచ్చిరి.

ఒడంబడిక క్లుప్త కాలము ముగిసిన తదనంతరము అనేకులు ఇచటనే నిలిచి స్థిరనివాస మేర్పరచు కొనిరి. ఇప్పుడు నేటాలు భారతీయులలో చాలమంది ఆఫ్రికాయందు జన్మించినవారే. తూర్పుతీర ప్రదేశస్థితులు హైందవులకు అనుకూలముగను యిరోపియులకు కేవలము ప్రతికూలముగ నుండుటచే తూర్పుతీర వాసులలో భారతీయులు ముఖ్యులు గాగలరు.

బోయరు యుద్ధమునకు ముందుగూడ భారతీయులు పొలిమేరలదాటి ట్రాన్సువాల్ ప్రవేశించు చుండెడివారు. కొద్దిమంది ఆరంజ్ ఫ్రీస్టేటుగూడ ప్రవేశించిరి. కేపు రాష్ట్రమునం దంతటను ౧౦ వేలకంటె కొద్ది జాస్తిగనుండిరి. ఆఫ్రికా రాష్ట్రములు ఒకటై యూనియన్ గా నేర్పడిన కొద్దికాలము వరకును విషమస్థితులు ట్రాన్సువాల్ నందే యేర్పడి యుండెను. కాని యీమధ్య నేటాలు హైందవవాసమును లకు ప్రబలవిరోధియై కేంద్రముగ మారినది.

నేటాలు అర్థికాభివృద్ధి కనుగుణ్యముగా, అతి విచిత్రముగా యిరోపియను జనాభాయందుగూడ వృద్ధి కాన్పించినది. ఇప్పుడు ఇది యూనియన్ నందలి సమస్త సంఖ్యకంటె హెచ్చింపుగా నున్నది.

ఆకలి దీర్చుకొనుటకు రొట్టెకొఱకైన తెల్లవారే భారతీయుల వృద్ధికి నరచి, వారిని నిర్బంధించుమని నిందలిడు చున్నారు. హైందవుని వినాశనము స్వల్పజీవనమే యిరోపియను చిల్లర వ్యాపారస్తుని ధ్వంసము చేయుటయే గాక, నగరములందు మానసిక వికాసము వలన నడపబడుచున్న కొద్దిపాటి జీవనోపాధులను మొదలంటు గూల్చుచున్నదని హైందవులపైన నింద మోపబడుచున్నది. ఇంతేగాక ఒక నగరమునందలి హైందవవాడలు, ఇతర భాగములతో పరస్పరము రాకపోకల సంబంధము కలిగియుండినచో నగరమునకంతటికి అనారోగ్య హేతువగునని తలంపబడు చుండెను. ఈ కారణముల వలననే భారతీయులను సాధ్యమైనంతవరకు వెడలగొట్టి మిగిలినవారిని ప్రత్యేక గూడెములందుంచవలయునని అంచనాలు సలిపినారు. కావుననే ౧౯౨౫ సం॥రమున ప్రభుత్వమువారు కొన్ని చట్టములను పై విషయముల కనుగుణ్యముగా తయారుచేసిరి.

హైందవ రాయబారము

అట్టి పరిస్థితులలో ఇండియా ప్రభుత్వమువారి రాయబార మొకటివచ్చి యీ విపరీత చట్టమును గూర్చి చక్కగ తెలియపరచినది. అటుమీద ఆఫ్రికా ప్రభుత్వమువారు యీ విషయమును త్వరలో జరుగనున్న సమావేశమునకు బంపిరి. ఆ కాన్ఫరెన్సువారు యూనియన్ ప్రభుత్వము వారినుండి హైందవుల స్థితిని చక్కబరచుటన్నను, యిరోపియులకు సమానమైన హక్కులు భారతీయులకు ప్రసాదింప బడునట్లును ఒక వాగ్దానమును బొందిరి. యీ సమావేశ నిర్ణయముల వలనను యూనియన్ ప్రభుత్వసభ్యులు కొందరు ఇండియాను సందర్శించుట వలనను ఉభయపక్షముల వారి మధ్య సుహృద్భావము కలిగినది.

హైందవులలో మిన్నయైన శ్రీనివాస శాస్త్రిగారిని యూనియన్ ప్రభుత్వమునందు భారత ప్రభుత్వ ప్రతినిధిగా నియమించుటచే యీ సుహృద్భావము బలవత్తరమై పెంపొందించు చున్నది. శాస్త్రిగారి గౌరవప్రదమైన యోగ్యత, అపార పాండిత్యగరిమ, నమ్రభావము గొప్పమేలును చేకూర్చినవి. వీరు హైందవుడన ,మాట అను దురుద్దేశమును తొలగించినారు. ఇంకను హైందవప్రజలనిన గౌరవము గలుగునట్లు జేసియున్నారు.

విద్యాసౌకర్యములు

ఇప్పుడు యూనియన్ ప్రభుత్వమువారు భారతీయుల విద్యాభివృద్ధికై మంచి ప్రయత్నములను సాగించుచున్నారు. దేశముయొక్క ఆర్థికస్థితి అభివృద్ధికి ఎచ్చిస్థితి పడనపుటనే దేశీయ ఉత్పత్తి విధానమునందు ఎట్టి ఆట్రకము పోటీలులేకయే భారతీయులకు స్థానము దొరకగలదను ఆశలు విశేషముగా గలుగుచున్నవి.

కాని హైందవసమస్య ఇంకను పరిష్కరింపబడలేదు. ఇంకమూడు సంవత్సరముల క్రితముకంటె యిప్పుడే మంచికాలములు కాన్పించుచున్నవి.

రెశిడెన్సి బజారులోని మార్కెట్టు అద్దెలు

తగ్గింపబడినవి

ఈ సంవత్సరము పై మార్కెట్టులోని దుకాణములు వేలము వేయగా అద్దెలు విపరీతముగ పెరిగినవని యిదివరకు ప్రకటింప బడినది. వర్తకులు, అద్దెలు స్పర్థముగ నున్నదనియు, పరస్పర ద్వేషముల వలన కోపము వలన అద్దెలిట్లు ఎక్కువ యిచ్చెదమనిరి గాని నిజముగా వారి యాదాయమునుబట్టి లేవనియు, అద్దెలు తక్కువచేయనిచో దుకాణములు తీసివేయుదుమనియు లోకల్ఫండు వారికి విన్నవించుకొనిరి. దీర్ఘ విచారణానంతరము మావిలేఖరి యభిప్రాయ పడినట్లే దుకాణముల లాభనష్టములబట్టి ఒక్కొక్క వానికి ఒక్కొక్క విధముగ స్థిరమైన అద్దెలేర్పరుప బడినవి. మొన్నటి వేలములో నెల ౧కి ౧౦ రూపాయిలు నిర్ణయింప బడియుండెను. కాని ఇప్పుడు అనుకాణమునకు ౪, ౫, ౬ చొప్పున స్థిరమైన అద్దెలేర్పరచిరి. వర్తకులందరు కంగీకరించినట్లు తెలియుచున్నది.

మరల మిర్యాలగూడ డివిజన్ అధికారి కథ!

పటేలు పట్వారీలు మెచ్చుకొనుట

ఇది హృదయపూర్వక మైనదా, లేక నయభయములవలన కలిగినదా!

మాకొక జాబు ౧౭ మంది పటేలు పట్వారీల సంతకములచే నొకజాబు చేరినది. ఆ జాబులో కొన్ని మొదలు చిక్కు వ్రాత యుండుటచేతను, అన్నియు తప్పుడు వ్రాతలు అనగా అక్షరముల తప్పుండుటచేతను, జాబు దీర్ఘమైనదిగా నుండుటచేతను, మేము ప్రచురింప జాలమైతిమి. అయితే దానిలోని ముఖ్య సారాంశమిది.

"మా కడసారి అభిప్రాయమేమనగా యావగిరి పల్లె రైతులు చెప్ప యితరి తాలూకా రైతులెందరును శ్రీయుత డివిజన్ ఆఫీసర్ సాహెబుగారియు మరి మునిషీల యొక్కయు అక్రమ ప్రవర్తనము వెల్లడించువారు లేరని మాకు నమ్మకము కలదు. యిట్లు మా విధేయులము"

"శ్రీవారు (డివిజన్ ఆఫీసర్) వచ్చినప్పటి నుంచి మా కెట్టి యిక్కట్లును కలుగలేదు. వారివిధార గుణము వర్ణనాతీతము"

ఈ జాబులో నీప్రకారము వ్రాయబడినది.

"౫ రూపాయిలు మనియార్డరుద్వారా రవానా చేయుచున్నాము. [illegible] పై కంతవ్య అయ్యినట్లు అయితే తెలుపవలెను. రశీదు పంపగలము"

రూపాయిలు కూడ మాకు జాబుకంటే ముందే చేరెను. ఈపని కవిచేతియుక తీసికొని జాబు తర్వాత చూచి మరల వాపసు పంపినారము.

(గో. సం)

లైఫు ఇన్స్యూరెన్సు (జీవితబీమా)

(పి. సూర్యనారాయణ శాస్త్రిగారు)

VII

బీమా కంపెనీల లోనికి ప్రవహించెడు ధనమే విధముగా వినియోగింపబడునో యిప్పుడెఱుంగ టుచితము. ఏ బీమాకంపెనీ యయిన గనీసము రు ౨౫,౦౦౦ లు గవర్నమెంటులో ధరావత్తు నుంచనిది బీమా వ్యాపారము చేయుటకు వీలులేదు. ఈ ధరావత్తు క్రమముగా వ్యాపారము పెరిగిన కొలదియును రు ౨,౦౦,౦౦౦ (రెండు లక్షలు) వరకు పూర్తి గావింప బడవలయును. అటుపయిని ధనమును గవర్నమెంటు ట్రస్టాక్టు (Govittrust Act) ననుసరించి యాచట్టములో వర్ణింప బడిన యంశములలో వినియోగించుకొనవచ్చును. గవర్నమెంటు రొక్కపు సెక్యూరిటీలు (Govt. Cash Securities) ఋణపత్రములు (Loan Bonds), డిబెంచర్ ఋణములు (Debenture Loans) పోర్టు ట్రస్టులు (Port Trustes), అంగీకృతములయిన పరిశ్రమల (Recognised Industris) యభివృద్ధియు వానిలో గొన్ని. వీటి యన్నిటికిని గవర్నమెంటు వారో ప్రజా సంస్థలో, పరపతిగల పెద్ద లోకలుమిగా నుందురు. గనుక నిర్ణయించు కొనబడిన నిబంధనలు తప్పక నెరవేరు చుండును. అసలున కెన్నటికిని మోసము గలుగదని వేరచెప్ప నక్కరలేదు. వీనిలోని ముఖ్య సూత్ర మేమన పత్రములోని మొత్తము ౧౦ లేక ౧౫ లేక ౨౦ లకు దీర్ఘ బడువటుల గవర్నమెంటువారో, కార్పొరేషను వారో, మున్సిపాల్టీవారో, లేక కంపెనీవారో యొప్పందం బడుదురు. అంత వరకును పత్రము సొమ్ముపై నూటికి కేడాదికిని ౪½ మొదలు ౬½ వఱకు వారి యవసరములను, లాభములను బట్టి వడ్డీ యిచ్చుచుందురు. వారి మొగలు కోర వఱకు జెల్లించిన రు ౧౦౦ ల పత్రము నిత్తురు. వ్యాపార పరిస్థితుల ననుసరించి పత్రములకు మార్కెట్టులో పలుకుబడి హెచ్చుచుండును. అట్టి సమయమున నా పత్రములు గలవారు. వానిని లాభమున కమ్ముకొనియెదరు. కావున కంపెనీలోని ధనముపై నూటికి కేడాదికి ఆచొప్పున వడ్డీయును మధ్యన అమ్మకము వలన లాభము సంపాదింతురు. గనుక లాభనష్టముల లెక్క జూచుకొనునప్పుడు చేసికొను వడ్డి (౩½ లే ౪½) కంటె హెచ్చు సంపాదింప గలుగుదురు. ఈ భేదమే లాభములుగా పరిణమించును. బీమా కంపెనీలో జేరునట్టి ధనమే యనేక పరిశ్రమలు ప్రారంభింప బడుటకు తోడ్పడిన ధనము. రైల్వే, యుగ్గావములు. కర్మాగారములు, ఫ్యాక్టరీలు నింక నెన్నియేని పరిశ్రమలు దేశాభివృద్ధికి హితమయిన పనులకును వినియోగమగు నది చాల యీకిదియే ధనము. గవర్నమెంటువారు తమ రొక్కపు సెక్యూరిటీల వలన వసూలు చేయు ధనము, కార్పొరేషను, మున్సిపాల్టీల వారు వసూలు జేయు డిబెంచరు ఋణము, నితర శ్రేణి కార్యములవారు ఋణపత్రముల వలన వసూలు జేయు ధనము నేటిదో లాభదాయకమగు ప్రత్యుపయోగ కార్యములకే వినియోగమగుచున్నది. గడచిన యూరపు ఘోర సంగ్రామమునకైన వ్యయము మొత్తములో నూటి కరువదో యెంతో బీమా కంపెనీల వారు యుద్ధఋణ పత్రముల (War Loan Bonds) ను గొనుట వలన నిచ్చినవి. కావుననే సామ్రాజ్యములు వీనిని దేశాభివృద్ధికరములగు సార్థక సంస్థలగాను జాతీయ ధనముగాను నెంతురు. అంత మొత్తము బీమా కంపెనీలు సప్లై చేయ గలుగుటచే వానియందు గల ధన బలము వెల్లడి యగుచున్నది. ఆ బీమా కంపెనీలే లేకుండిన యూరపు నేడు వేరు విధముగా నుండి యుండెడిది. బీమా కంపెనీలోనికి వచ్చుధన మొక్కొక్కడు తన సంపాదన యుడిగెడు కాలమునకో, తన యనంతరము తన వారి యాధారమునకో కొనిన పట్టాపై జెల్లించెడు కిస్తుల మొత్తమే. కావున యూరపు సంగ్రామమునకు దోడ్పడిన కంపెనీల ద్వారా యొక్కొక్కడు తమ దేశమునకు జాతికి గలిగిన విపత్తునకు సాయపడ గలిగెను. కావుననే బీమాకంపెనీలు దేశైశ్వర్యమును బెంపుజేయు సంస్థలు.

బీమా కంపెనీలు వ్యక్తి క్షేమమునకు దేశక్షేమమునకు దోడ్పడును గనుక నే సంఘైక్యమునకు సోదరభావము బెంచును. బీమా కంపెనీలో ఆరోగ్యవంతులు తమ జీవితముల బీమా చేసికొందురు. అకస్మాత్కాల మరణములు నాకు రావని యెవరును ముందుగ జెప్పజాలరు. కావున వీనివలన మరణించిన వారికి కంపెనీవారు నిర్ణీతమయిన మొత్తమును జెల్లింతురు, అనగా మిగిలినవారి సొమ్ముపై వచ్చుచున్న లాభములోనుండి కొంత భాగము నిచ్చుచున్నారు. బీమా కంపెనీయొక సమిష్టి కుటుంబము. పట్టాదారులందరు సోదరులు. అకాల మరణముల వలన గతించిన వారి కుటుంబమును మిగిలినవారు పోషింతురు, అనగా సుఖముగా దీర్ఘాయుష్మంతులుగా నున్నవారిచే కష్టదశలోనున్న వారికి సాయము నిప్పించు సంస్థ యిదియే. వ్యక్తి సంఘము కొఱకున్ను. సంఘము వ్యక్తి కొఱకున్ను. (All for each and each for all) బాటు పడుటయే సహకార జీవనమునకు ముఖ్య సూత్రము, కనుక నే ప్రతివాడును దాను కష్టించి సంపాదించు కొనియెడు కాలములో కొంతసొమ్ము బీమా వాయిదాల క్రింద జెల్లించుచు సంఘ సమిష్టి క్షేమమునకు దోడ్పడు చుండినవాని కకాల మరణము గాని, సంపాదన యుడిగిన కాలము గాని తటస్థించినప్పుడు వాని వారికి గాని వానికే గాని సంఘము లేక కంపెనీ ధన సహాయమిచ్చి తోడ్పడును. కావున స్వధర్మము నెరవేర్చ సంఘముపై హక్కు గల్గించు కొనదలచిన ప్రతివాడును దన జీవితము బీమా చేయించుకొనవలయును. ఫలితార్థ మేమన బీమా ధనము వ్యక్తి క్షేమమునకు, సంఘ క్షేమమునకు, దేశ క్షేమమునకు లాభప్రదముగా వినియోగింప బడును.

ఆర్యసమాజపు ౩౪ వ వార్షికోత్సవము

సర్వదానందస్వామి గారధ్యక్షత వహించిరి.

బలిదానమే ఆర్యసమాజపు సందేశము.

"హిందువులారా! ఇప్పటికైనను మేల్కొనుడు, మహమ్మదీయ సోదరులనుండి పాఠమును స్వీకరింపుడు. వారివలెనే మీమతమునకై మీఆర్యజాతికై ప్రాణమానధనముల సర్పించ సంసిద్ధులై యుండుడు."

ఇదివరకు ప్రకటింపబడిన ప్రకారము నిన్నటి దినము సాయంకాలము ౫-౩౦ గంటలకు ఆర్య సమాజపు ౩౪ వ వార్షికోత్సవము శ్రీ సర్వదానంద స్వాములవారి యాధిపత్యమున ఆర్య పాఠశాలయందు అత్యంత జయప్రదముగా జరిగెను. ఇంచుమించు వేయి జనులీ సభయందు పాల్గొని యుండిరి స్త్రీ సమూహమునకు ప్రత్యేక స్థలము ఏర్పాటు చేయబడెను. పుణ్య పథమున పత్రికా విలేఖరులకు తగు స్థానము లభించియుండెను.

రాయ విశ్వేశ్వర నాథ గారు శ్రీరామానుజానంద సర్వదానందులను సభికుల కెరుక పరచిన తరువాత ఉత్సాహవంతులగు శ్రీ రామానుజానందు గారు ఒక ఘంటకాలము వరకు "వేదముల మహాత్మ్యము" గూర్చి ఉపన్యసించిరి.

ఇతిహాసమును గాంచిన రెండు సంగతులు విచిత్రములుగ దోచును. ఒకటి ప్రపంచము యొక్క పురాతన చరిత్ర ఇక మతముల విషయమై చూచినచో ప్రస్తుత మతముల రూపములు కొన్ని వేల సంవత్సరముల నుండి మాత్రమే యున్నవని ఎన్సైక్లోపెడియాలో చెప్పెను. వీటిని చూచుట వలననే ననున దేశమ మెక్సికో జనుల సంస్కృతి జాడలు అడవిలో జూచుట వలన నవి వేదముల నుండి గ్రహింప బడినవై యుండునని తెలియును.

నాకు తెలిసినంతవరకు దీని మతము ఇంకాలేక ఇండికా మతముల నుండి తీసికొన బడినవి. ఇంకా, ఇండికానుండి తీసికొన బడినవని మీకు తెలిసియే యున్నది. వేలకొలది సంవత్సరముల క్రింద రాజ్యపాలన జేసిన రాజుల రాచరికమును చూచి జనులు భయపడు చుండిరి. వారి మతము హిందూస్థానములోని మతమునుండి తీసికొన బడెను. పురాతన ఇజిప్షియన్లు, ఇండియన్ల మతములు గలిసి యుండెను. ఈ రాజులో కొన్ని నూర్ల సంవత్సరముల నుండి హిందూస్థానపు మతాచారములే నడుపబడు చున్నవి. ఈ సంగతులన్నియు పురాతన చరిత్ర వలన మనకు తెలియు చున్నది. భారతదేశములో వేదిక నాగరికతా ప్రభావము భూలోకమంతట వ్యాపించియుండెను. శ్యామ, దేశము జావా, సుమాత్రా, బాలి, మొదలగునవన్నియు ఫార్దర్ ఇండియా! [Farther india] చరిత్రను జూచిన తెలియును. కాలానుసారముగ వైదికధర్మము పడిపోవు చున్నది. మనము పడిపోవు చున్నాము. బుద్ధుని కాలములోనున్న సంస్కృతి సిరియా, చైనా జపాను వరకు పోయెను. కాని నిజమైనను వైదిక సంస్కృతి, ప్రపంచమునందు చీకటిలో గప్పియున్నది. పూర్వ కాలమున ఆర్య జాతికి, వైదిక ధర్మము తెలిసియుండెను. ఇప్పటి యధోగతి, దారిద్ర్యము, కష్టమునుజూచి మీరు ఋషుల సంతాన మగుదురా యను ప్రశ్న బయలుదేరు చున్నది. కావున మీరిప్పుడు ఋషి సంతానము వారమని చెప్పునటుల చేయుడు.

కత్తి వలన రాజ్యముల జయించిరి. పోగొట్టుకొనిరి. ఆర్యులు చేసిన రాజ్యము ధర్మవైదిక సంస్కృతి వల్లనే ఏ మందిరమున్నిటి కాశ్చర్యము గొలుపునట్టుగ గట్టబడెనో దాని పునాదులు పడిపోవు చున్నవి.

ఆర్య సమాజమున నేమిటో నేనిప్పుడు చెప్ప దలపలేను. ప్రాచీనా ధారములపై స్థాపితమైన మందిరమును ప్రాచీనా ధారములపై భూలోకమున నుంచుట కొరకై ఆర్య సమాజము చేసిన పనిని కనుడు.

ధర్మమనగా జ్ఞాన ప్రకాశముచే మస్తకము మెఱుపించును. శారీరక పరిస్థితుల చక్కజేయును. అందఱు స్వయం ప్రకాశకులు కావచ్చును. ఏధర్మ మిట్లుండెనో దాని గతి ధర్మదేవతా మందిరములోనున్న దానిని చూచి మాసోదరులు పవిత్రులు కాలేరు.

ధర్మమునకు నేటి యుపయుక్తపు షమలలో నిచ్చిరి. మా స్త్రీలోని నట్లు పవిత్రములని తలచుచున్నాము. అవియే యుస్పృగ చేయుటకు కొల్పునట్లుగ నుండును. అచ్చట గంగ ననుమానింపవలెను. ఏజాతీయ జీవనము యొక్క సిరు రూఢియను కుండలో నుంచబడెనో వానివల్ల మలినమై యధోగతికి వచ్చినదని దయానందుడు కొక రుపదేశించి, ఆతనిని వెడలి భారత దేశమునందు వైదిక ధర్మ ప్రచార మొనర్చునటుల జేసిరి.

బుద్ధుడు వచ్చి కొంత కాలమైనతర్వాత అశోకుడు పాలన మొదలిడెను అప్పుడాతని మొదటి శిష్యుడు సభయందు లేచి రాజా మేము మీదగ్గఱ ఒకటి యడిగెదము, ఇచ్చెదవాయని యడుగ రాజామలకు ఒప్పుకొనెను. బుద్ధమత ప్రచారమునకు కావలసిన ధనము నిచ్చెను. అశోకుని సోదరి, చిన్న తమ్ముడు భిక్షురూపము చేసికొని, ప్రచారమునకై వెళ్లిరి. దీనికి కారణము, వారికి ధర్మము పట్ల గల నమ్మకము! సభ్యులారా మీ హృదయములలో నగ్ని యుండెనేని, వైదిక ధర్మముపై శ్రద్ధ భక్తి యున్నయెడల యింత త్యాగమావశ్యకము, ఇంత శ్రద్ధ చేయలేని ధర్మమేటికి కాలనా!

ఢిల్లీలోని స్వాదేశిక సభా విషయము తెలిసికొనగెదను. అప్పుడు మీకు వైదిక ధర్మ విషయమై తెలియును. కొన్నిపూటలలో లార్డ్ హార్డింగు గవర్నర్ జనరల్ గా నున్నప్పుడు ఇంపీరియల్ సెటిలుమెంటు ట్రస్టుకు జరుగు సమయమున నొక ప్రార్థనాలయ విషయమై హార్డింగుగారు ఆ స్థానమువద్దకు వెడలి ముసల్మానుల విశ్వాస పాత్రుడాయెను. లేనిచో మహమ్మదీయు లాతనిచంపి వేయుచుండిరి. మహమ్మదీయులు మతమునకై ప్రాణ మర్పించగల ధీరులు. వీరో వీరికి పాదలు.

ఇప్పుడు ఇంపీరియల్ స్పెషల్ ఢిల్లీలో యగుచున్నది. అచ్చట చిన్న మస్జిద్ వచ్చెను, రైల్వేవారు ౫౦౦౦ రూపాయిల స్థానమునకై నిత్తుమనిరి కాని ముసల్మాను లొప్పుకొన లేదు.

కావున మీరంతరు మీ ప్రార్థనాలయములకై మీ మతమునకై ఇట్లు పాటు బడవలెయును. ప్రాణ మాన, ధన మర్పించుటకు సంసిద్ధులై యుండవలెను

ఓం శాంతి శాంతి శాంతిః

తరువాత శ్రీపూజ్య సర్వదానంద స్వాములవారు కార్య క్రమమునందు ప్రకటింప బడిన ప్రకారము "ప్రకృతి" ని గూర్చి మాటలాడక "దైవ మున్నాడా లేడా" అను విషయముపై తర్కోపన్యాసము గావించిరి. కృతజ్ఞతా వందనానంతరము సభ రాత్రి ౯ గంటలకు కరతాళధ్వనుల మధ్య ముగిసెను.

బొంబాయి సమ్మె ౧ లక్ష ౧౭ వేల కూలీలాగి పోయిరి

వివిధ విషయములు

స్వదేశ సంస్థాన పరిపాలనా విచారణ సంఘము

కేంద్రీయ స్వదేశ సంస్థానాధీశులు ప్రతినిధులుగా చేరిన ఒక యూనియను కౌన్సిలు ఏర్పాటు చేయబడునట. ఈ కౌన్సిలులో గవర్నరు జనరలుగారి కార్య నిర్వాహక మంత్రి వర్గము కూడ చేరియుండును. స్వదేశ సంస్థానముల కన్నిటికిని క్షేమంకరమైన విషయములు యీ యూనియను కౌన్సిలునందు చర్చింపబడి యనుశాసింపబడును. సుప్రీం కోర్టు అనునది యొకటికూడ స్థాపింపబడునట. స్వదేశ సంస్థానాధీశుల కన్యోన్యముగా కలిగెడి వివాదములనున్ను సంస్థానాధీశులకును బ్రిటిష్ ప్రభుత్వమువారికిని కలిగెడి వివాదములనున్ను యీ సుప్రీం కోర్టువారు పరిష్కారము చేయుదురట.

ఈపై జెప్పిన పద్ధతులకు అనేక సంస్థానాధీశులు కొందరు ముందుముందు అమోదించిరి. కాని, నైజాము గారును, మైసూరు మహారాజా గారును బరోడా మహారాజా గారును, తిరువాన్కూరు మహారాజా గారును, బరోడా మహారాజా గారును, కొచ్చిను ప్రభువుగారును మాత్రము పై పద్ధతిని అమోదించలేదు. సర్. సి. పి. రామస్వామయ్యరుగారు యీ పాలనపద్ధతి చాలా ఆవశ్యకమైనదని బుజువుచేసిరి. ముఖ్యముగా రెండు కేంద్రానుకూల పీఠములను ఏర్పరచుటవల్ల బ్రహ్మాండమైన ద్వంద్వ పరిపాలన యొక్క ఏర్పాటి వ్యవహారము లేనిమను కొనసాగవు అని సి. పి. రామస్వామయ్యరు గారు చెప్పిరి.

ఇప్పుడు యీ స్వదేశ సంస్థానాధీశుల సంఘము నిర్ణయముగా కోరినట్టి ముఖ్య విషయ మేమనగా:—

బ్రిటిష్ వారికి, స్వదేశ ప్రభువులకును జరిగియుండిన సంధి ఒడంబడిక పత్రములలోని షరతులను పూర్తి యింతమాత్రం జా సెరవేర్చవలయును. ఆయా సంస్థానముల యొక్క ప్రభుత్వ విధానముల తోడను స్వవిషయములతోడను బ్రిటిషు వారెట్టి జోక్యమును కలుగ జేసికొనకూడదు.

స్వదేశ సంస్థానములన్నియు తమ ప్రత్యేక సార్వాధికృతలను గలిగి యుండి సమష్టిగా అన్యోన్య క్షేమమునకై కృషి చేయునట్లుగా ఏర్పాటు చేయవలెను.

కారింతులో భూకంప నాశనము

కారింతు భూకంపముచే ఏప్రిలు ౨౨ సాయంకాలము వరకు ౧౧ గురు చనిపోయిరి. కారింతులో గొప్పనష్టము కలిగెను. పెక్కుఇండ్లు కూలినవి. టెలిగ్రాపు కార్యాలయము నేలకూలెను. చెలశాలలు నాశనమైనవి. క్రొత్తగా కట్టిన భవనములు మాత్రము ఏదో నష్టపడి నిలిచినవి. తక్కిన భవనములన్నియు నాశనమైనవి. విద్యుచ్ఛక్తి కార్యాలయములు నాశనమైనవి. దేశమంతయు అంధకారమునై చీకటిగా నున్నది.

ప్రజలకు ముందుగా హెచ్చరిక నిచ్చుటచే వారు తప్పుకొనుటచే విస్తారముగ మృతులసంఖ్య కనిపించదు. లుట్రాకి దగ్గర స్నానముచేయు ప్రదేశము నాశనమైనది. 30 మంది చనిపోయిరనియు 50 ఇండ్లు కలమాకిలో పాడైనవని తెలియుచున్నది.

వేలకొలది నిలువనీడలేక యున్నారు

24 గంటలలో 30 పర్యాయములు పెలోపినెసస్‌లో భూకంపము కలిగెను. రాత్రి తొమ్మిదిగంటలకు మొదటిదెబ్బ తగిలెను. దీనితో ప్రజ దిగ్భ్రమం చెందిపోయిరి. ఇంకొక 8, 4 గంటలకు ఇంకొకసారి ఎక్కువ కంపము కలిగెను. అప్పటికి ప్రజలు ఊరి వెలుపల నున్నారు. పదివేలమంది ఇండ్లులేకున్నారు. కట్టగడ్డకూడ సగమున్నది, పూర్తిగ కూడలేదు. లుత్రాకిలో 2,000 ఇతరచోట్ల 4000 మంది ఇండ్లు లేకున్నారు.

సైమను బహిష్కారము
కాంగ్రెసు నాయకులపై కేసు

డాక్టరు సత్యపాలు మున్నగు కాంగ్రెసు నాయకులు సైమనుసంఘు బహిష్కరణము చేయుటకై ప్రజా ప్రబోధము చేయుచు అల్లరమూకను ప్రోత్సాహపరచి నేరారోపణ చేసి కాంగ్రెసు నాయకులపై ఆరోపించబడెను. ఈ కేసు [illegible] ప్రారంభమైనది. విచారణ జరుగుటకు ముందే [illegible] కోర్టులో హాజరైరి. పోలీసువారు కోర్టుముందు సాక్ష్యము నిచ్చియుండిరి.

[illegible] సాక్ష్య మిచ్చుచు [illegible] 300 మంది జనము [illegible] నాయకులు [illegible] వచ్చినారు [illegible] జనులు [illegible] 20 మంది [illegible] తొడ్డి [illegible] వెళ్లిపోవలసినదిగా [illegible] తీర్చినపుడు [illegible] పిస్తోలు [illegible] పోలీసు వారు [illegible] చెప్పెను.

ఇంకా ముగ్గురు సాక్షులు ఇట్లే సాక్ష్యమిచ్చిరి. కాంగ్రెసు నాయకుల తరఫున 12 మంది ప్లీడర్లు వాదించుచున్నారు.

గాంధిమహాత్ముడు

గాంధిమహాత్ముని బరోడాఖండ ప్రయాణము యీ సంవత్సరము మానివేయబడెను.

హైదరాబాదు బజారు ధరలు

వేలూరి లింగయ్య అండ్ సన్సు,
వర్తకులు, కమీషన్ ఏజెంట్లు
ఉస్మానుగంజ్ హైద్రాబాదు (దక్కన్.)

ధరలన్నియు హాలీలు.
పల్లా—౧౨౦ సేర్లు తూకం.
సేరు—౮౦ తులములు.

వైశాఖ శు॥ ౯

కందిపప్పు	పల్లా	౨౫	౦	౦
లంకపప్పు		౧౪	౦	౦
మినుపప్పు		౨౩	౦	౦
పెసర పప్పు		౨౮	౦	౦
శిరిశెనగ పప్పు		౨౧	౦	౦
శెనగపప్పు		౨౦	౦	౦
జలాలియాగోధుమలు		౨౨	౦	౦
పిసీగోధుమలు		౨౦	౦	౦
శరబతిగోధుమలు		౨౨	౦	౦
బన్సిగోధుమలు		౨౪, ౨౫	౦	౦
మక్కగోధుమలు		౧౮	౦	౦
నాసికరాంబియ్యము కొ॥		౨౩	౦	౦
నావగ్రాం ,, సా॥		౨౭	౦	౦
తెల్లిగడ్డ		౫	౭	౦
ఎల్లిగడ్డ శేరు ౧౨		౩	౪	౦
మంచినూనె శేరు ౨		౬	౦	౦
రాగి		౯	౦	౦
పిచోడిబియ్యము		౪౫	౦	౦
అనుపోలుబియ్యము మాతళి		౨౧, ౨౯	౦	౦
లాకేలు ముంతలు		౧౨	౧౪	౦
శెనగలు ముంతలు		౧౫	౧౪	౦
పులుసులు		౧౦	౦	౦
ఫలసాలు శే.౬		౬	౭	౦
[illegible]		౮౨	౦	౦
[illegible]		౨౬	౧	[illegible]
[illegible]		౧౩	౧౦	౦
[illegible]		౧౮	౦	౦
[illegible]		౧౮	౨	[illegible]
పాకొబర్ బియ్యము		౨౧	౭	౦
అనుసన్న బియ్యము		౨౩	౦	౦
గవుడబియ్యము		౧౯, ౨౦	౦	౦
తెల్ల జొన్నలు		౧౧	౧	౦
పచ్చజొన్నలు		౯	౧౨	౦
సజ్జలు		౧౦	౧౨	౦
మినుములు		౧౪	౬	౦
నెయ్యి శేరు ౪౦		౬౨	౦	౦
సన్నమిరప కొత్తవి		౨౧, ౨౩	౦	౦
చింతపండు కొ॥		౨ల	౦	౦
కొబ్బరి గోతాలు చి॥ ౧౦౦		౫౨	౦	౦

గోలకొండ పత్రిక

విభవ సంవత్సర వైశాఖ శు॥ ౯

శనివారము

ఆర్యసమాజ మహాసభ

హైదరాబాదులో నిన్న ప్రారంభమైన యార్యసమాజ వార్షికోత్సవోదంత మించుక వేరుచో ప్రకటింపబడినది. హైదరాబాదులో ప్రతి సంవత్సరమును జరుగవలసిన యీసభ మూడు సంవత్సరములనుండి జరుగక యీసంవత్సరము మరల జరుగుట యిచ్చటి యార్య సమాజము వారి లోపముకానేరదు. హైదరాబాదులో దీని కనేకాటంకములు గలిగెనని తెలియుచున్నది. ఏదియెట్లున్నను ప్రకృతి మైనను నీసభ జరిగినదని సంతసింపవలసియున్నది.

ఏతుభ మహోత్తమున ఆర్య సమాజమును మహర్షి దయానంద సరస్వతీ స్వాములవారు స్థాపించిరో కాని నాటినుండియు నీసమాజము హిందూస్థాన మందంతటను నత్యంత ప్రసంశనీయమైన సంఘ సముద్ధరణ విధానముల నొనరించుచు వచ్చినది. ఏప్రెల్ ౧౦ వ తేది క్రీ. శ. ౧౮౭౫ వ సంవత్సరమున ఆర్య సమాజము శ్రీదయానంద మహర్షిచే స్థాపింప బడెను. ఈ యార్యసమాజము హిందూ మతములోని లోపములను బహిష్కరించునదై యీమతమునకు నూతన శక్తిని గలిగించినట్టిదై యున్నది.

నిన్నటి మహాసభలో శ్రీ రామానంద స్వామిగారును శ్రీ సర్వదానంద స్వాములవారును హిందూమతమునుగూర్చి యుపన్యసించిరి. రామచంద్రస్వాముల వారి యుపన్యాసము గంభీర యుద్రేకజనకమై యుండెను. ప్రాచీనము నుండియు నార్యులొక్క హిందూస్థానమందేగాక పశ్చిమ మెక్సికో దేశమందును. తూర్పున చీనా జపానులందును, పశ్చిమమున యవనద్వీపములనుండి తూర్పున జావా, సుమత్ర, బలీ, కాంబోడియా (కాంభోజ)చంపా, మున్నగు ద్వీపములందును తమ సనాతనధర్మ సందేశమును, తమ యద్వితీయ విజ్ఞానము నెల్లు వ్యాపింపజేసిరో నిరూపించి చెప్పిరి. మరియు ముసల్మానుల కెట్లు తమ మతమందు పట్టుదల గలదో హిందువుల కట్లు కలదాయని ప్రశ్నించిరి. మతముపై యభిమాన ముండకూడదని యెవ్వరును జెప్పరుగాని మూర్ఖపు పట్టుదలగాని, పరమ తామసపు పట్టుదలగాని యెల్లకాలము ప్రపంచమందు జెల్లిరచ్చుటలేదు. రామానందస్వామి చూపించిన పట్టుదల యిట్టిదికాదు, ధర్మమున నెద్దియో వారు విశదీకరించి యట్టి ధర్మములకై ప్రాణముల సహితము సమర్పించ గలిగిననేకాని మతము వృద్ధికి రానేరదని వారి యభిప్రాయము. ఏసుక్రీస్తు స్వధర్మమునకై నిధనము పొందినవాడగుటచే తననేడు క్రైస్తవమత మెల్లెడలను ప్రచారమందున్నదను విషయము గమనింపదగియున్నది.

ఆర్యసమాజ సందేశమును రామానంద స్వామియొక్క మాటల్లో జూపించెను. ‚‚బలిదానము' ఈ బలిదానము నేటిదికాదు. ఇది ప్రాచీనకాలమందు హిందువులలో విశేషముగా నుండెడిది. ఆత్మత్యాగము మనలో నడగంటిని నాటినుండి మతము దౌర్బల్యమును బొందుచు వచ్చెను.

శ్రీ సర్వదానంద స్వాములు విశేషముగా వేదాంతమును బోధించిరి. వీరు తమ యుపన్యాసములో సార్సీ, ఉర్దూ, కవుల నునహరించుచు ప్రాచీనార్యులు బోధించిన తత్త్వములకు భిన్నముగా వీరెవ్వరును బోధింపలేదని నిరూపించిరి. సాధారణముగా వేదాంతమన్న జనసామాన్యమునకు దలనొప్పి, అట్టి విషయముల వీరు విద్యాసంపత్తిచేతను, మనోహరములగు నుపమానములచేతనేమి యందఱ మనముల నాకర్షించిరి.

ఈ వార్షికోత్సవసభ లింకను రెండుమూడు దినములు జరుగును. వీని విషయమును గూర్చి ముందు చర్చింతము.

ఆర్యసమాజప్లేగు కార్యాలయసభ

హైదరాబాదు

(మా స్వకీయ ప్రతినిధి)

ఏప్రిలు ౨౫ తేది సాయంత్ర ౬ గంటల కార్య సమాజ మందిరమున సభ నవాబు ఫఖర్ యార్ జంగ్ బహాదుర్ మౌలవీ మహమద్ ... గారి యధ్యక్షత క్రింద జరిగెను. శ్రీయుత ఎం. లక్ష్మణరావు హైకోర్టు వకీలుగారి యీశ్వర ప్రార్థనపిమ్మట తరువాత రాయ్. బిశ్వేశ్వర్ నాథ్ గారు సభకు స్వాగత మిచ్చిరి, ఆర్య సమాజము ప్లేగు మొదలగు కష్ట సమయములందు పనిచేయుట యిది ప్రథమ పర్యాయము కాదు. ఈ సమాజమున కొందఱో సహాయము చేయుట వల్లనే యిది జయప్రదముగ బనిజేయజాలినది. ఈ సంవత్సరము సమాజము, సోషల్ సర్వీసులీగు కలిసి విశేష పరచి థియేటర్ లో ప్లేగు హాస్పిటలును దెరచి శక్త్యను సారము జనులకు ఔషధోపచారమును గావించినది. నేటి సభకు నవాబు ఫఖర్ యార్ జంగు గారధ్యక్షత వహింతురని సమ్మతించినందుకు వందనము లర్పించుచున్నానని చెప్పిరి.

అధ్యక్షుడు తన ప్రారంభోపన్యాసమునందు, తనకీ సభాధిపత్యము దొరకినందున తన మనస్సులో మూడు విధములగు భావము లుదయించెనని చెప్పెను. ఒకటి ఆతనికిట్టి కార్యమునందు పాల్గొనుట కిదే ప్రథమ మనియు, రెండవది సమాజపు నేటి సభయొక్క ప్రత్యేకత గలదనియు, ఎందుకననిది మనుష్యులను ఘరిస్థితులనుండి రక్షింపబడు చున్నదనియు, మూడవది తానిట్టి పనికెల్ల నర్హుడు కాకున్నను తన్నధ్యక్షునిగా జేసి వారలకు కృతజ్ఞతను దెలుపుట తన కర్తవ్యమనియు జెప్పి, ఇంతవఱకు దాను ప్రేక్షకులు చెప్పినట్లు వినుచుండెననియు, నిప్పుడు తాను సభాధ్యక్షుడై యుండుట వలన సభవారే తాను చెప్పినట్లు వినవలయుననియు, అందువలన తానింతవఱకు గల స్థానము క్రిందనే కూర్చుండుననియు, సభవారిందుల కాక్షేపింప వలదనియు జెప్పితాను క్రింద గూర్చుండెను.

తరువాత సెమార శ్రీలక్ష్మీ శంకర శర్మగారు చేసిన ఉర్దూ ప్రసంగములను సుశ్రావ్యముగ జదివెను. దానిమీదట శ్రీయుత లాలా గయాప్రసాదు ఆర్య సెక్రెటరీ ఆర్య సమాజముగారు నివేదికను జదివిరి. పిమ్మట డాక్టరు రామస్వామి నాయుడుగారు డాక్టరు పోలంగారు, డాక్టరు దిగంబర సింగుగారు వైద్య విద్యయందు విషయములపై నుపన్యసించిరి. గర్భిణీ స్త్రీలను గూడ ప్రత్యేకముగ రక్షణ చేయవలెననియు, తనకు ప్లేగు సంవత్సరముల యనుభవము వల్ల నేనష్టమును గలుగనని దెలిపెననియు, అందువలన ప్లేగు రాకుండుటకై ప్రతివారును నిర్బంధముగ ఇనాక్యులేషన్ చేయించుకొనవలెననియు, ప్లేగు కాలమునందెలుకలను చంపవలయుననియు, ఎలుకలు లేకున్న ప్లేగుండదనియు పోలంగారు తమ యుపన్యాస మధ్యమున జెప్పిరి. తరువాత అధ్యక్షుడు తన యంత్యోపన్యాసమున, ప్రతిపనియు కారణములేకుండ జరుగదనియు, ప్లేగువచ్చుటకు గూడ ఈశ్వరోద్దేశ్యమేమైన నుండుననియు, మాలథస్ యనువారి ప్రకారము ప్రపంచములో జనమెక్కువైన సృష్టియు జనమును తగ్గించి క్రొత్తవారికి స్థలమిచ్చుటకొఱకు ప్లేగు మొదలగు వ్యాధుల నీశ్వరుడు బంపుచుండుననియు, అందువలననే మేము విచారింపవలసినపని లేదుగాని పరిశుభ్రత [శుభ్రత] యనియు, మర్యాద [అఖ్లాకు] అనియు సెలవిచ్చిరి. పండిత కేశవరావుగారు సభవారికి కృతజ్ఞతలు జెల్పిరి.

స్థానికవృత్తాంతములు

సిద్ధిపేట మున్సిఫుగారు

సిద్ధిపేట మున్సిఫుగారగు బన్సీలాలుగారికి ౨౧ ఖుర్దాదునుండి ౧ నెల ౨౫ దినముల సెలవిచ్చి యున్నారు. వీరి స్థానమున హైకోర్టు ముతర్జము అగు మౌల్వీ రజామహమ్మదు ఖానుగారు ఏర్పాటయి యున్నారు.

హజ్ యాత్రకై సెలవు

౨౩ ఖుర్దాదునుండి ౭ నెలలవరకు హజ్జికి మదీనాకు యాత్రచేయుటకు జాల్నా మున్సిఫుగారగు మౌల్వీ మహమ్మదు అబ్దుర్రహీము గారికి సెలవొసంగ బడినది. వీరిస్థానమున మనూదలీ సా॥ బి.ఏ ఎల్.ఎల్.బి.గారు పనిచేయుదురు.

దుర్గాప్రసాదు

ట్రైనింగు స్కూలు వైసుప్రిన్సిపాలుగారగు దుర్గాప్రసాదుగారి యుద్యోగకాలము ౧౩౩౭ ఫసలి అంత్యమువరకు హెచ్చింపబడినది.

ఓరంగల్

మేజర్ షాః మిర్జాబేగ్ గారు ఇచ్చటి మొహతెమీముగారుగా నుండిరి. వీరు ౨౫ ఖుర్దాదువరకు శలవుతీసికొని యుండిరి. ఈ స్థానములో అహమ్మదలీ ఖానుగారు పనిచేయుటకు, సదరుద్దీన్ ఖానుసాహేబు గారు సర్కిల్ ఇన్స్పెక్టరుగారుగను నియమింప బడినారు.

శ్రీనిజాము ప్రభువుగారి ఫర్మానాను సారముగా ౩౧ ఖుర్దాదునుండి కోర్టు ఆఫ్ వార్డ్సునుండి యీ క్రింది ఆరుయెస్టేటులు విముక్తి చేయబడినవి.

౧. సాదర్ జంగ్	యెస్టేటు
౨. షహాబోద్దుజంగ్	,,
౩. ఖాదిరుద్దౌలా	,,
౪. ఇఖ్తారుద్దౌలా	,,
౫. అజ్మత్ జంగుబహాదర్	,,
౬. మిర్జా ఫయాజలీఖాను	,,

ఈ యెస్టేటుల విషయమై కమిటీవారు బాబె హుంకూమతు వారికి తమతమ అభిప్రాయముల నిచ్చి యున్నారు.

ఈ ఆరు యెస్టేటులను క్రమముగా నిక్రింది వారివారుల యధీనము చేయబడుచున్నవి

౧. నవ్వాబు మహమ్మదలీఖాను బహాదరు
౨. మహమ్మదు గాలిబేగ్ ఖాన్ గారు
౩. నవ్వాబు నూరుల్లా నేనుగారు
౪. నవాబ్ ఆక్షఫ్ నవాజజంగ్ బహాదర్
౫. నవాబ్ అజ్మత్ జంగ్ బహాదరు
౬. మిర్జానహాదరు అలీఖాన్ గారు

గత బుధవారమునాడు పోలీసు మొహితమీమ్ అగు సయ్యద్ ముజహర్ హుసేన్ గారు బీదునుండి జాల్నాకు మార్చుకొని వెళ్లినారు.

నిజామతు జంగుగారు

నవ్వాబు నిజామతుజంగు బహాదరుగారి యుద్యోగపరిమితి హెచ్చింపబడుటచే రాజకీయశాఖ సఫాయికచ్చేరి, అరాయిషిబల్దా కచ్చేరియు ఒక దినము సంతోష సూచకముగా మూయబడెను.

సఫాయికచ్చేరికి మోరీలకట్టుసంబంధములో దరఖాస్తులు వచ్చుచున్నవనియు, ఇప్పుడు మోరీలపని కొంతకాలమునిలిపి నామనియు కచ్చేరివారు తెలుపుచున్నారు.

అదిలాబాదు మునసఫుగారగు మౌల్వీ మీరు నియాఖతలీఖాను గారికి ౨౪ ఖుర్దాదునుండి ౧౫ తీరు వరకు జాడ్యపు సెలవు వొసకినది. వారిస్థలములో మౌల్వీనిజా మొద్దీన్ గారు పనిచేయుదురు.

హైకోర్టులో ఫైసలానిగారుగనున్న అక్బర్ అలిగారికి సాదుమోద్దు చేసుకొనుటకు సెలవిచ్చి యున్నారు.

రాష్ట్రకాలమానము

ఈ వారములో మొత్తము రాష్ట్రమంతట నెండలు విశేషముగనుండెను. గుల్బర్గా, మహబూబునగరము, నల్లగొండ జిల్లాలలో మాత్రము చ్చటచ్చట కొన్ని చినుకులు పడినవి.

పర్భని, రాయచూరు, బీదరు, ఆదిలాబాదు జిల్లాలలో కొన్ని భాగములలో నీటి కరువు సంభవించినది.

నాందేడ్, నల్లగొండ, వోరంగల్ జిల్లాలలో పశువుల జాడ్యములున్నవి.

ఏప్రిల్ ౨౧ వ తారీఖువరకు జిల్లాలలో ధరలీ ప్రకారముండెను.

గోధుమలు	౧ రూపాయికి	౮౺	శేర్లు
మోటబియ్యము	,,	౮౺	,,
జొన్నలు	,,	౧౦।	,,

హైదరాబాదులో ఆతారీఖు వరకు ధరలీ ప్రకారముండెను.

మోటబియ్యము	౧ రూపాయికి	౫౺	శేర్లు
పచ్చజొన్నలు	,,	౧౨	,,

రాష్ట్రముపైకి హెచ్చుధర ఔరంగాబాదు తాలూకాలో జొన్నలు ౧ రూపాయికి ౬ శేర్లు ప్రకారమున్నది.

దేవరకొండ మున్సిఫ్ గారు

మౌల్వీ అబ్దుల్ రౌఫ్ గారు అస్వస్థత వలన ఒక మాసము సెలవు పొందినారు. వీరిస్థానమున సూరా అజీరలీ గారు పనిచేయుదురు.

సవరణ

పొరపాటు వలన గతసంచికయందు నిజామత్ జంగుగారి యుద్యోగకాల పరిమితి ఒక సంవత్సరమునకే హెచ్చింపబడినదనుటకు బదులుగా అమీన్ జంగుగారిపేరు అచ్చయినది. పాఠకులు గమనించుదురు గాక!

దేశభాషా పత్రికాభిప్రాయముల గ్రహింపుటకు

నేటిదినము ప్రకటింపబడిన “ముషీరె దక్కన్ పత్రిక” తన సంపాదకీయము నందిట్లు వ్రాయుచున్నది.

రాష్ట్రమున మాప్రతి ప్రజలయందు ప్రబోధము కల్పుటకును ప్రభుత్వమువారి కార్యములపై సలహానిచ్చుటకును నెలకొల్ప బడెను.

ప్రభుత్వమువారు వీకొన్ని సంవత్సరములలో పత్రికలు ప్రజలాభిప్రాయములని చివరకు తెలిసికొనిరి. కాలము నేకరీతిగా నుండదు. విద్యాభివృద్ధి జరుగుచున్నది. ప్రజలలో విద్యావంతులు ప్రబలు చున్నారు. పత్రికలును ప్రబలుచు చున్నవి.

నిజాం రాష్ట్రము యొక్క ముఖ్య భాషముఖ్యముగా తెలుగు తెలంగాణమునందు మరాఠీ, కన్నడ వ్యాపకమందు ప్రచారముండుచుండుట వలన ఆభాషా పత్రికలు నెలకొల్ప బడినవి. నాటికి నాంగు కూడ హిందువులలో తెలుగు, మహారాష్ట్రులకన్న యెక్కువమంది గలరు. ఉర్దూభాషను గురించి ఇక చెప్ప నవసరము లేదు. అట్టి తరి హైదరాబాదు ప్రెస్సు కమిషనరుగారు మహారాష్ట్ర ఆంధ్రపత్రికల యందు ప్రకటింపబడిన రాష్ట్రీయుల అభిప్రాయముల గ్రహింపుటకు గాను ప్రత్యేకశాఖ నొకదాని నేర్పరచి లాభము గాంచగలరని తలచుచు మన్నాము.

నవ్వాబు లతీఫుద్దౌలా గారు

హైనవ్వాబుగారి జన్మదినోత్సవ సందర్భమున హాయిగా ఆనకోరులు తమ పక్షమున నవ్వాబు గారికి అభ్యాహిక విందొసగిరి.

అగ్నిప్రమాదము

గురువారమురాత్రి మానీ సాగరులో రెండు గడ్డికొట్టము లంటుకొనెను. ఎట్టకేలకు వారెందరో కలసి మంటలార్పివేసిరి.

వామన నాయకుగారు

నిర్మలపీర వామన నాయకుగారు సికిందరాబాదు మ్యునిసిపల్ సభాయి కమిటీ సభ్యులుగా ఎన్నుకొన బడిరని తెలియుచున్నది.

దక్కన్ మానవ సేవాసమితి

సికింద్రాబాదులోనున్న ప్యాకెట్టు ఎంజనీల గూడెములో దక్కన్ మానవసేవ సమితిచే స్థాపింపబడిన ఎంజనీల బాలికా పాఠశాలకొరకు నిర్మింపబడిన కట్టడము యీనెల ౨౯—౬—౨౭ ఆదివారమునాడు సాయంకాలము ౬॥ గంటలకు ఆగు పూజ్యపాదులు శ్రీపరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీశ్రీశ్రీ నారాయణతీర్థ స్వామిజీ వారిచే తెరువబడెను.

ఇట్లు
రేకుమళ్ళ నరసింహాము
కార్యదర్శి.

గ్వాలియర్ సంస్థానము

"మన రాష్ట్రముకన్న చాల మేలుగానున్నది"

అధికార స్వత్వములు గల శాసనసభ—సర్వజనాంగీకార పరిపాలనము
పండిత కేశవరావుగారి యభిప్రాయము

హిందువులకు దేవాలయములు మహమ్మదీయులకు మసీదులు కట్టించుట.

స్థానిక పత్రికయగు „రయ్యతు'' పండితగారు యీప్రకారము వ్రాసియున్నారు. గ్వాలియరు సంస్థానము వైశాల్యములోను, ఆదాయములోను చాలాతక్కువది. యీసంస్థానముయొక్క వైశాల్యము ౨౬ వేల ౩౬౯ చదరపుమైళ్లు జనసంఖ్య (౩౫) లక్ష (౯౫) వేలు యీ సంస్థానముయొక్క ఆదాయము ౨ కోట్ల ౧౪ లక్షల రూపాయిలు ప్రతిసంవత్సరమునకు రాబడియై యున్నది. కాని యీవిషయముల హైద్రాబాదుకన్న చిన్నదైనను పరిపాలనయందు హైద్రాబాదు రాష్ట్రమును చాల మించియున్నది. యీసంస్థానాధిపతియగు మహారాజా సింధ్యాను యిచ్చటి ప్రజలు అతిప్రేమతో జూచుచున్నారు. కొంతకాలముక్రిందట వీరు యూరపులో మరణించిరి. యిప్పుడు అతని కుమారుడు చిన్నవాడు. యిచ్చటి పరిపాలనము ఒక కమేటిద్వారా జరుగుచున్నది. యీకమేటిని యిచ్చటి బాబెహుకూమతనవచ్చును. యీకమేటివర్గముపై అధికారిణిగారుగా మహారాణిగారు వున్నారు. రాజు పిల్లవాడైనను రాణి పర్దాలోపలి స్త్రీయైనను యిచ్చటి పరిపాలనము శ్రేష్ఠముగను సర్వజన అంగీకారముగను జరుగుచున్నది. ప్రతిజాతికిని న్యాయము దొరకుచున్నది. ప్రతివాడును ప్రభుత్వముయొక్క మేలుకోరుచు దానికై తన ప్రాణధనములనుకూడ అర్పించుటకు సిద్ధముగా నున్నారు. గ్వాలియరు సంస్థానములోని సైనికపద్ధతి హిందూస్థానపు స్వదేశరాష్ట్రములన్నిటిలో శ్రేష్ఠమైనది. యిచ్చటిరాజు జాతిచే మహారాష్ట్రుడయ్యెను. సైన్యాధిపతిగా నొక బ్రాహ్మణుడున్నాడు. యీయన ముప్పది (౩౦) సంవత్సరములు [illegible] గురించి బ్రిటీషు ప్రభుత్వమువారు ఎల్లప్పుడు ప్రశంసించుచుందురు. యిచ్చటి శాసననిర్మాణసంఘము [illegible] [illegible] సభ్యులు అధికారులు [illegible] జనులచే ఎన్నుకొనబడినవారు. [illegible] హైదరాబాదు మజ్లిసుకన్న మేలైనది. ఏలయన యీసంఘములో ప్రశ్నలు వేయుటకును, తీర్మానముల సంవాదము చేయుటకును, ఆదాయవ్యయములపై [మినహాజల్] చెప్పుటకును అధికారమున్నది. యిది హిందూ సంస్థానమైనను, యిచ్చటి బాబెహుకూమతులో సుమారు సగముమంది ముసల్మానుసభ్యులున్నారు. యిచ్చటిరాజు జాతిమత భేదములను పాటింపక అందరిని ఏకదృష్టితో జూచుచున్నారు. యిచ్చటి బాగేలంకు నేనుచూడగ నాకొక ఆశ్చర్యకరమగు విషయము గోచరించెను. యిచ్చటిరాజు యిచ్చటి హిందువులకు దేవాలయముకట్టించుటయేగాక సర్కారుఖర్చుతో నొక మసీదును సహా కట్టించినాడు, మఱియు సిక్కులకొరకు గురుద్వారమును నితరులకొరకు వారివారికి తగినట్టి మందిరములను కట్టించినారు. యీనగరము గాయకులకు ప్రసిద్ధిచెందినది. (తాన్‌సేన్) నిచ్చటివాడే. యిచ్చటిరాణి ప్రజాహిత కార్యములను చాలా శ్రద్ధగలది. ఒక మహాసభలో యీమె యితర స్త్రీలతో పాటుగా పర్దాలోపలకూర్చుండి సభాకార్యములు గమనించుచుండెను. యిచ్చటయున్న జిల్లాలలోను పురపాలకసంఘములు ప్రజాప్రతినిధులచే నడుపబడుచున్నవి. యిచ్చటి రాజభాష మహారాష్ట్రము అయినను ప్రజలభాష విశేషముగా హిందీ యగుటచే రాజాగారు హిందీభాషనే కచేరీ భాషగా నేర్పాటు చేసియున్నారు.

నిజామాబాదు

(స్వకీయ విలేఖరి)

మహారాజా కిషన్ ప్రసాదుగారి రాక

గ్రంథాలయము

ఇక్కడ ఒక గ్రంథాలయమైనను లేదు. దీనిని గుఱించి మేము పూర్వము గోలకొండ పత్రికలో స్పష్టముగా తెలిపి యుంటిమి ప్రస్తుతము అట్టి గ్రంథాలయ నిలయమునకై మోతీలాలు సేటు చందా చేయుచునున్నారు. యిదివరకు (౫౦౦) రుపాయిలు జమ ఐయ్యినవి తెలియుచున్నది. దీని విషయ మే మెంతో సంతసించుచున్నాము.

మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహాదరు

సర్ కిషన్ పరుసాదు బహాదరు గారు ౧౩ ఖుర్దాదు స్న ౧౩౩౭ ఫసలీ మంగళవారం ౭ గంటల ఉదయము వరకు స్పెషల్ రైలుబండిలో హైదరాబాదునుండి యిక్కడికి చేరిరి. ప్లాటుఫారమున జనులు గుంపులు గుంపులుగా నిల్చియుండి సంగి వందనములు చేసిరి. తర్వాత ఈ శేఖ అవల్ తాలుకదారుగారి బంగులాలో నియమింపబడిన కెంపునకు తమ జవానా, సిబ్బంది యుక్తముగా మోటారులలో చేరిరి. నాటి సాయంకాలము ఇక్కడినుండి ౧౦ మైళ్ల దూరముననున్న డిచిపల్లికి పోయి మిషనరీ దవాఖాన, రోగపీడితులను కరుణా దృష్టితో జూచి ౫౦౦ రుపాయిలు దయచేసి ౭ గంటలవరకు కెంపునకు చేరిరి.

౧౪ ఖుర్దాదు బుధవారం నాటి సాయంకాలమున మహబూబు గంజులో నుండి పెద్దరోడు మూర్గంగ ఖిల్లా (జేలు) చూచుటకు పోయి అక్కడ గంటవరకు తిరిగి చూచి తర్వాత కెంపునకు విచ్చేసిరి.

౧౫ ఖుర్దాదు నాడు గవర్నమెంటు స్కూలుకు దయచేసి ౧ గంటసేపు తరగతులన్ని తిరిగి చూచిరి, వారి వెంబడి మెదకు సూబా విద్యాశాఖ సదరు మొహతమీంగారు తాలుకు దారుగారు, మొదలగు వారుండిరి. పిల్లలకు మిఠాయి నిమిత్తమై ౫౦ రూపాయిలు దయచేసిరి, అటుపిమ్మట „నిజామియా సరస్వతీ విద్యాలయమునకు వెళ్లి ౧౦ నిమిషములు వరకు నిలిచి ఇట్టి స్కూలునకు సర్కారునుండి ఏమియు సాయము లేదని వేడినందులకు మంజూరు ఇవ్వగలమని చెప్పి విద్యార్థుల నిమిత్తమై ౨౫ రుపాయిలు దయచేసి కెంపునకు వెళ్లిరి

౧౬ ఖుర్దాదు శుక్రవార మగుటచే [illegible]శ్వరములోనున్న „శ్రీ నీలకంఠ'' స్వామి, శ్రీరామ మందిరమునకు పోయిదర్శించిరి.

౧౭ ఖుర్దాదు ఉదయము గంజు సేటు, సాహుకారుల సాహాయ్యముచే కట్టుచున్న ధర్మశాలకు పోయి „ఈశ్వర్'' [illegible] దర్శించు [illegible] రూపాయిలు అక్కడి దేవాలయము కద్ద అర్పించిరి. అక్కడినుండి వెళ్లి కోటను, పోలీసు మొహతమీం కచ్చేరిలో తనిఖీ చేసుకొని ౧౧ గంటలకు కెంపు చేరిరి. మరల సాయంకాలము శ్రీ[illegible]దుట పోలీసు మొహతమీం అగు „తుర్రాబు అలీఖాన్ గారు పోలీసు కవాయితు చేయించిరి, అటు తర్వాత ఆటలు జరిగెను. మొహతమీంగారికి పూలహారము చేసిరి, ఆటు తర్వాత ౭ గంటల రాత్రికి ముందే కెంపునకు వచ్చి ౧౮ ఖుర్దాదు తెల్లవారి ౪ గంటలకు రైలుపై ఇక్కడ నాందేడునకు వెళ్లిరి. వీరున్న దినములలో రోగులకు [illegible] లకు రూపాయి అర్ధరూపాయి నాణెములు దానముచేసిరి

భారత దేశములోని గ్రామములు

కూడుగుడ్డ లేక కృషించు రైతులు.

(హెరాల్డు మాన్ గారు)

ప్రస్తుతము భారత దేశమందలి యువతీ యువకులలో నొక విధమగు చలన ముదయించినది. గ్రామములయందలి పరిస్థితులన్నియు క్షార్తిగ పాడైయున్నవని వారు నమ్ముచుండుటయే యిందులకు కారణము.

భారత దేశమందలి గ్రామములయొక్క ఆర్థిక వ్యవహారము లెంతమాత్రమును బాగుగలేవు. కాలువలు చెరువులు మున్నగు నీటి వసతులుగల భూములయొక్క స్థితియెంత యవ్యాకులముగ నున్నదో, తెలుపనవసరము లేదు.

నేటి గ్రామ జీవనము కడుంగడు దుర్భరమై యున్నది. తమ శక్తికి తగిన ఆదాయములేని కుటుంబములు ఆరోగ్యమునకు వలయునంత యాహారమును గాని దేహమునకు వలయునంత వస్త్రమును గాని లేకుండ కాలమును విచారముతో గడపుచున్న సంగతులలో అతిశయోక్తి యించుకేనియు లేదు. ఈ కారణముచేత నేయ సౌఖ్య మెంతమైనను కష్టతీయమై యున్న గ్రామముల నావరించియున్న దరిద్రతయే యొక్కువ మరణములకు కారణ మగుచున్నది.

గ్రామ జీవితముతో కొంచెమో గొప్పయో సంబంధము గలవారలు పై విషయములను తప్పక యంగీకరించెదరు.

గ్రామ జీవన మిట్లు పాడగుటకు అనేకమంది అనేక ములగు కారణములను చెప్పుచున్నారు. క్రమానుగతముగ భూములు చిన్న చిన్న వగ విభజింపబడుచుండుట యీ దరిద్రతకొక కారణముగ కొందరు చెప్పుచున్నారు. గ్రామముల యందు నివసించుచున్న వడ్డీ వ్యాపారుల వలననే గ్రామముల వ్యవహారములు పాడగుచున్నవని కొంతమంది యనియున్నారు. ఈ విదజనల వలన దేశమున కెక్కువ నష్టమైన గూడుచున్నదని గమనించిన కొంతమంది యిందుకు సంబంధించిన యొక చట్టమును బొంబాయి శాసన సభయందు ప్రవేశ పెట్టియున్నారు.

నేను విషయమును తీవ్రాలోచన గావించియుంటిని. శలువురు చెప్పుచు వచ్చిన పలు విధములగు కారణములు కొంతవఱకు గాకున్న కొంతవరకైనను ప్రస్తుత సంతతి బాధ్యతను గలిగియుండు ననవచ్చును.

భారత జాతీయ భావమునకు పునాదియగు నీ గ్రామము లిట్లు పాడుకాకుండ చూడవలసి యున్నది. గ్రామముల యొక్క ఆర్థిక స్థితిగతులను చక్కజేయుటకు ప్రతి విద్యావంతుడు ఆలోచింప వలయును.

గ్రామముల యందలి రైతు ప్రజకు సంవత్సరములో ఆఱుమాసముల కాలమున కన్న యెక్కువ కాలము పనియుండదు. అట్టి సమయములయందు వ్యవసాయదారులకు యేవిధమైన వేరుపనులుండిన అది కొంతవరకు లాభకరముగ నుండును. పల్లెలయందు పెద్ద పెద్ద పరిశ్రమల నెలకొల్పుట వలన నా పరిశ్రమాలయములు సంవత్సరములో ఆఱుమాసముల కాలము మూసియుంచవలసి యుండును. అంతియేకాక పెద్దపెద్ద కర్మాగారములను నెలకొల్పుట వలన నష్టము వాటిల్లుటయే గాక గ్రామ జీవనమందు మాధుర్యము నశించును. గాన యీ విషయమునకు ప్రయత్నము లెవ్వియు చేయరాదు.

గ్రామ జీవన సంస్కార విషయమై చాల కాలము ప్రత్యేక కృషి గావించిన వాకీక్రింది సంస్కారములు గావింప బడవలయునని తోచుచున్నది.—ప్రస్తుతము పాత పద్ధతుల ననుసరించియే వ్యవసాయము గావింప బడుచున్నది గాని అందు మార్పులేదు. యెకరమునకు యెక్కువ పండించుటకు తగిన యవకాశములు గలవని తెలియుచున్నది. గాన ఆ నూతన విధానములను పల్లెటూరు వ్యవసాయదారుల కెఱింగింప వలయును. పంటల కాలమైన పిమ్మట మరల కాలము వ్యర్థపుచ్చు రైతుల కనువగు గృహ పరిశ్రమల నెలకొల్పి తద్వారా వారల యార్థిక విషయాభివృద్ధి కొక మార్గమును చూపింప వలయును. ఆటుతరువాత గ్రామవాసుల యుపయోగార్థము అప్పుడప్పుడు వ్యవసాయ వస్తు ప్రదర్శనములను సాగింపు చుండవలయును. ప్రతి చోటునను పరపతి సంఘములు నెలకొల్పబడునట్లుగ చూడవలయును.

భారతదేశ పరిశ్రమల నాశనము

ఇంగ్లీషువారు సాలెవాండ్ల వ్రేళ్ల కోసి నాశనచేసిరి.

మహాత్మాగాంధిగారి వ్యాసము

ఇంగ్లీషు ప్రభుత్వమువారు ఇంగ్లీషువారు చేసిన దుండగములను కప్పిపుచ్చుటకై యెన్నెన్నియో యుపాయముల చేయుదురు. భారత పరిశ్రమలను, భారతీయుల కౌశల్య దిగుణములను నాశనము తామే చేసితిమని యొప్పుకొనుట కిచ్చగించరు. పూర్వము తూర్పుఇండియాకంపెనీ [ఇంగ్లీషు] వారు భారతీయులైన సాలెవాండ్రను బలవంతముగా పట్టునూలును ఎడకుమని చెప్పువారు. బొటనవ్రేళ్లను కోసికొనిరని యిటీవల శాసనసభలో చర్చకు వచ్చెను. దానిని ప్రభుత్వమువారు త్రోసివేయ జూచుచున్నారు. ఈ వార్తను మొదలు విలియంబోల్ట్సు వ్రాసెను. దానిని రమేశ చంద్రదత్తు వ్రాసెను. ఇప్పుడు ప్రభుత్వవారు బోల్ట్సు నమ్మదగనివాడని చెప్పదొడగిరి. బోల్ట్సు వ్రాసినది తప్పని నిరూపింపజాలరు కాని బోల్ట్సు సత్ప్రవర్తనము కలవాడు కాడని చూపించుచున్నారు. మరియు నీ బోల్ట్సును కంపెనీవారు వాని చెడ్డనడతకై కంపెనీనుండి వెడల గొట్టియుండిరి. ఇట్లు చెప్పుట వకీళ్ల పద్ధతియే. వకీళ్లు సాక్షుల నోడగొట్టజాలనప్పుడు వారి గుణములనుగూర్చి చర్చింప మొదలిడుదురు. దుర్గుణము కలిగినవాడు సదా చెడ్డపనులు చేయుననుటతప్పు. ఈ బోల్ట్సు వ్రాసినది తప్పని నిరూపించువరకు అది అబద్ధమని త్రోసివేయ జాలము. ఈ విషయములో ఒక్క బోల్ట్సు మాత్రమేకాదు అనేకులుకూడ ఇంగ్లీషువారి దౌర్జన్యములను వర్ణించియున్నారు. నూరుమందిలో నొక్కడు అబద్ధము చెప్పిన తక్కిన వారందరు అబద్ధము చెప్పినవారగుదురా? [illegible] దత్తుగారు తమ గ్రంథములో వ్రాసికొన్న విషయములను ఇంగ్లీషువారు మనఃపూర్తిగా స్వదేశ పూర్వకముగా భారత పరిశ్రమలను నాశనము చేసిన విషయము ల సంహారింపబడెను „[illegible] కోట్లకొలది స్త్రీపురుషులు [illegible] పరిశ్రమలు జీవించుటకు [illegible] పరిశ్రమను నెట్టులైన [illegible] దచేయవలెనని ఇంగ్లీషువారాలోచించిరి. దీనికై [illegible] తమ ఫ్యాక్టరీలలో [illegible] పనిచేయించిరి. దీని ఫలితము [illegible] కాలములో [illegible] మాయమైనవి. [illegible] స్వదేశపరిశ్రమలు [illegible]. ఇంగ్లీషు వ్యాపారము [illegible]. ఎట్లన [illegible] లో ప్రత్తిపట్టు [illegible] సముద్రములనుండి [illegible] దేశము [illegible] [illegible] సన [illegible] [illegible] ”

[illegible] ఇంగ్లీషువాడిట్లు వ్రాసెను „ఇం[illegible] [illegible] హిందు [illegible] యూపాయముల [illegible] వారి పరిశ్రమల [illegible] నాశనము చేసిరి”

విల్సను గారును మన్రోగారును, [illegible]గా వ్రాసినారు.

ఇట్లు [illegible] తర్వాతకూడ ఇంగ్లీషువారు తమ నేరము కప్పిపుచ్చు ప్రయత్నించుట శోచనీయము.

జాబులు

మ॥ రా॥ రా॥ కంఠముసత్యనారాయణ నాయుడుగారికి:

మహాశయా,

గోలకొండ పత్రికలో తమరు ప్రకటించిన లేఖను చదివితిని. బాల్యవివాహములు నిజముగనే వాంఛనీయమైనవి కావు. ఈ విషయమున సంస్కారమును కోరువారిలో నేనొకడనైయున్న మాట వాస్తవమే. కాని సత్యమని నమ్మిన ఈ విషయమును ఆచరణలో పెట్టుటకు వలయు ధైర్యసాహసములు నాకు లేక పోయినందుకు నేనెంతయు చింతిల్లుచున్నాను. నాయీ హృదయ దౌర్బల్యమును నే నొప్పికొనుచున్నాను. నేను మిషలు పన్నుటకుగాని, నావర్తనమును సమర్థించుకొనుటకై ఇతర కారణములను చెప్పుటకుగాని యత్నింపను, నావలెగాక, ఆంధ్రసోదరులందు కార్యశూరత్వము పెంపొందుగాక యని దేవుని నేవిధముల ప్రార్థించుచున్నాను.

ఇట్టి విషయమును పత్రికాముఖమున ప్రకటించి దేశమునకు సేవచేసిన తమ ధైర్య, సౌజన్యములను నే నభినందించుచున్నాను.

విధేయుడు

మాడపాటి హనుమంతరావు.

మ. శ్రీ. గోలకొండ సంపాదకులకు

ఆర్యా,

౨౧ వ యేప్రెలు ౧౯౨౮ గోలకొండ గ్రామసమాచారములలో పాల్వంచ సంస్థానమున „కలప వ్యాపారములు చాలతగ్గినవి” యని మీ విలేఖరి వ్రాసియున్నారు. లేఖకుడు యిట్టిదేమి ఆధారముతో వ్రాసెనో తెలియకున్నది. పాల్వంచ వదంతులు కలప విషయమై వేరువిధముగ నున్నవి. పత్రికలో మాత్రమిట్లు ప్రచురమగుటవల్ల కలపవర్తకముతో సంబంధముగల వారికి వింతగ నున్నది.

ఇట్లు

నడింపల్లి గోవిందరావు

మ. రా. రా. కోదాటి రామకృష్ణరావు బి. ఏ. గారి దివ్యసన్నిధికి

ఆర్యవర్యా,

సూర్యాపేటలో జరుగబోవు సభల సందర్భమున సికింద్రాబాదు హైద్రాబాదు బొల్లారంనుండి కొందరు యాదవ ప్రముఖులు రానున్నారు. సూర్యాపేటలోను చుట్టుపట్టు గ్రామముల యందున్న యాదవులకు ఈ వార్తను దెలిపి తాము తయారు చేయనున్న ప్రోగ్రాములో „యాదవసభ” కు కూడ అవకాశమేర్పరచినచో కృతజ్ఞులమయ్యెదము. మీ [illegible], [illegible] సభల [illegible] మనసెమ్మే, మహనీయుల ఉపన్యాసములను యాదవ ప్రముఖుల ఉపదేశములను విని స్వసంఘాభివృద్ధియెడ శ్రద్ధ వహించినచో తాము మా సంఘమునకు ఎంతయు పకారము చేసినవారగుదురో ఆలోచించిన తమకే పని భారముగా దోచదు. స్థానికులైన యాదవులలో ముఖ్యుల పేర్లను దెలిపినచో వారితో నుత్తర ప్రత్యుత్తరములను జరుపుట కవకాశముండును. దయచేసి శ్రద్ధ వహించగలరు. ఇచ్చట ౫ సంవత్సరములనుండి యాదవ సమాజము పనిచేయుచున్నది. యాదవుల సర్వతోముఖాభివృద్ధికై కృషిసలుపుచున్నది. వివరములు తమకు విదితములే గనుక విశేషముగా వ్రాయ నవసరములేదు.

ఇట్లు విన్నవించు విధేయుడు

సంఘం సీతారామయ్య యాదవ.

మా పల్లెటూరి చందాదారులకు సూచన

పల్లెలలో నుండు చందాదారులు తమకు పత్రికలు ర[illegible]గి ఒక్కొక్కతూరి ౧౫ దినములకో కొన్ని చోట్ల నెలకో యొక తూరి చేరుచున్నవనియు, ఆ పొరపాటును మేమె సవరించువారమనియు తలంచుచున్నారు. ఆ విషయములో వారు ఆయా తమ టప్పా శాఖల మున్షీలకు టప్పా జవానులకు సక్రమముగా వారమునకొక తూరియైన పల్లెలకు పంపునట్లేర్పాట్లు చేయుటకు వ్రాసికొన వలయును. ఆ మున్షీలు అట్లు వ్రాసికొనినప్పటికిని సరియైన యేర్పాటులు చేయని యెడల మున్షీలపై షికాయతు హైద్రాబాదు సదరు టప్పా ఖానాలో నాజము సాహేబుగారికి వ్రాసికొనవలెను. వెంటనే అన్నియు చక్కబెట్టబడును. ఈ మాత్ర మోపికలేక మా పైననే యన్ని నేరములను నారోపించుట సరిగాదు.

చందాదారులందఱికి సూచన

తామింతవరకు మమ్ము ప్రోత్సహించి చందాదారులై యున్నారు. మా పత్రిక మూడవ సంవత్సరము తీరు [illegible] ౧ తేదినుండి ప్రారంభమగును. చందాకాలము ముగిసిన వారికి వీ. పీ. లు వెంటనే పంపుచున్నాము. అనుగ్రహించి తీసికొని మాకు సాయపడుదురని ప్రార్థన. అట్లు మీకు పత్రిక యిష్టములేని యెడల వీ. పి. తిరుగుగొట్టి మాకు నష్టము కలిగించుటకు మారుగా నిష్కర్షగ [illegible] చేసి యొక కార్డు వ్రాసి పంపిన నదియే అనుగ్రహముగా భావించి కొందుము.

సంపాదకుడు

ప్రభుత్వావసరములు

పూర్తిజేయును.

—

ప్రపంచము నందన్ని స్థలములు [illegible] బ్రదర్సు కమ్పెనీవారి బండ్లను వయోగించుచు. ఇవి [illegible] బహువంతమగు, [illegible] ఉష్ణశీతప్రదేశాలలోని కేపురోడ్లయందును. [illegible] ఆస్ట్రేలియా [illegible] ఇతర ప్రదేశ్య [illegible] బండ్లను వాడేవారి చెప్పిన [illegible] వచ్చే.


బలమైన ఫ్రేములును, స్ప్రింగులు [illegible] ఇతర [illegible] చే [illegible] ప్రయోజన [illegible] తేలవు. అందువలన [illegible] రకముల బండ్లకన్న [illegible] బండ్లు చాల మైలైజి [illegible] తక్కువ [illegible] వచ్చును.

ఇతర వివరముల [illegible] తెలుసు [illegible] విలాసమునకు వ్రాయవలయును.

బొంబాయిసైకలు అండు మోటారు ఏజెన్సీ లిమిటెడ్.

౫౨, ౫౩, జేమ్సుస్ట్రీటు,

సికింద్రాబాదు (దక్కన్.)



The Car for Today—and Tomorrow

Dodge Brothers Four supports the contention of leading automotive engineers that the car of the future will be comparatively light and of medium wheelbase.

For it will travel rough roads with greater comfort than other cars of its weight, and forge its way through traffic as no larger car can do with safety.

Dodge Brothers motor has always been noted for economy of fuel and oil but in this new Four with the famous "124" motor, oil economy is made more certain by an improved lubrication system and gasoline consumption is reduced one fifth.

DODGE BROTHERS MOTOR CARS

టెలిగ్రాం:—మోటార్ స్ట్రీట్సు.

టెలిఫోను నం. ౨౧.

కావలెను

గోలకొండ పత్రికా కార్యాలయమునకు ఇద్దరు తెనుగు కంపాజిటరులు కావలెను. దరఖాస్తుదారులు స్వయముగ మేనేజరుతో మాట్లాడవలెను. జీతము పనినిబట్టి యుండును.

మేనేజరు

గోలకొండ పత్రికాలయము

త్రూపుబజారు

హైదరాబాదు

REG. No. N. 45.

REG. No. M. 2185

గోలకొండ పత్రిక.

త్రూపుబజారు హైదరాబాదు, దక్కను.

సంవత్సరము చందా రు. ౭-౦-౦

అర్ధసంవత్సరము ,, ,, ౩-౧౨-౦

విడి పత్రిక ౦-౧-౪

శ్రీయుత

STAMP.

Printed and Published by K. Balakrishna Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn.